www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

సోమవారం 28, సెప్టెంబర్ 2024 పేజీలు: 04



# దళారుల వ్యవస్థకు ప్రభుత్వమే చెక్ పెట్టాలి

## నిండా మునుగుతున్న పత్తి రైతులు



- పత్తి రైతులను సర్కారే ఆదుకోవాలి
- పడిపోయిన పత్తి ధర..
- ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో రైతుల ఆందోళన..
- నిలిచిన కాంటాలు..



2 లో..



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు, అక్టోబర్ 27:

నేడు మడికొండ సత్యసాయి కన్వెన్షన్ హాల్లో తొర్రూరు పిఎసిఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్ కుమార్తె దుర్గ భవాని దిలీప్ కుమార్‌ల వివాహ మహోత్సవంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి హనుమాండ్ల యశశ్విని రెడ్డి దంపతులిద్దరూ సుఖశాంతులతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి దీవించారు వెంట. కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలూ.. అధైర్యపడొద్దు..

- నెల రోజుల్లో అందరికీ రుణమాఫీ
- పదేళ్ల కాలంలో లక్ష రుణమాఫీ చేయని బిఆర్ఎస్ ప్రభుత్వం
- రుణమాఫీపై బిఆర్ఎస్ నాయకులది మొసలి కన్నీరు
- బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మే పరిస్థితిలో రైతులు లేరు
- రుణమాఫీపై నిరసన చేయడం సిగ్గుచేటు
- అభివృద్ధి పై చర్చకు సిద్ధం
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయలేని బిఆర్ఎస్ నాయకులు కొందరు నేడు రైతుల పక్షాన మొసలి కన్నీరు కారుస్తూ నిరసనలు చేపట్టడం హాస్యాస్పదమని ఎమ్మెల్యే మేఘారెడ్డి విమర్శించారు. ఆదివారం వనపర్తి పట్టణంలోని నంది హిల్స్‌లో గల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి అంటూ 7లక్షల 12వేల కోట్ల అప్పు చేసి జేబులు నింపుకున్నారని టిఆర్ఎస్ పార్టీ చేసిన అప్పుకు కాంగ్రెస్ ప్రభుత్వం నెలకు 5600 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నామని మిగతా 2లో..



# దళారుల వ్యవస్థకు ప్రభుత్వమే చెక్ పెట్టాలి







**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, శ్రావణ్**

ఆసియా ఖండంలోని రెండో అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ అయినా ఎనుమాముల మార్కెట్‌లో పత్తి రైతుల ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ రైతుల బ్రతుకులు ఎన్నడు మారుతాయో పత్తి దిగుబడి మొదలైన ప్రతిసారి ఇదే తంతు పత్తి గింజల వేసేనాటి నుండి పత్తి దిగుబడి వచ్చే వరకు పత్తి ధర ఆకాశాన్ని అంటుతూ రైతులను ఊరి స్తుంది ఒక్కసారి దిగుబడి మొదలు కాగానే ఆ ధర అ మాంతం ఆకాశం నుండి నేల మీదకు వస్తుంది ఆఖరికి రైతుకు పురుగుల మందు దిక్కైతుంది దీనికి కారణం దళారులు, వ్యాపారులు మార్కెట్ నిర్వాహకులు, అధికా రులు, అందరు కలిసి సిండికేట్‌గా మారి పత్తి ధరను వారికి నచ్చినట్టు మార్చుతూ రైతుల పొట్ట కొడుతున్నారు పత్తి పండించే రైతు అప్పుల పాలు అవుతున్నాడు ఆ పత్తి మీద వ్యాపారం చేసే వాడు మాత్రం కోటీశ్వరుడు అవుతున్నాడు రైతులకు ఇంత అన్యాయం జరుగుతున్నా కూడాయే ప్రభుత్వం ఆదుకోలేదు ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని సరైన గిట్టుబాటు ధర మాకు కల్పించాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## దేవాలయాల అభివృద్ధికి సహకరిస్తా



- శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం కమాన్ పునర్నిర్మాణం
- కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అక్టోబర్ 27:**

నియోజకవర్గంలోని ఆలయాలను పునర్నిర్మాణం చేయడానికి తన వంతు కృషి చేస్తానని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ అన్నారు. నియోజకవర్గంలోని రెండో వార్డు రసూల్పుర లో శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం కమాన్ పునర్నిర్మాణం పనులను ఎమ్మెల్యే శ్రీ గణేష్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ... తను ఎమ్మెల్యే కాక ముందే ఎన్నో దేవాలయాలకు సహాయ సహకారాలు అందించానని గుర్తు చేశారు. దేవాలయాల అభివృద్ధి కోసం తన వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శాంసన్ రాజు, రఘురామన్, అడ్వకేట్ వినోద్, సంద్రపాటి నాగరాజు, శ్యామ్, శ్రీహరి, సుధా, గోవర్ధన్ రాజు, గోపాల్ యాదవ్, గోపాల్ రాజు, శేఖర్, హనుమంతరావు, రామ్ రాజు, శ్యామ్ రాజ్, రమేష్ యాదవ్, సాయి, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నదాతలు అధైర్యపడొద్దు..



(మొదటిపేజీ తరువాయి..)

వెల్లడించారు. జిల్లాల అభివృద్ధి ప్రాతిపదికన అన్ని జిల్లాలలోనూ అభివృద్ధి జరిగిందని అదేవిధంగా వనపర్తి జిల్లాలోనూ ప్రభుత్వ కార్యాలయాలు కళాశాలలు నెలకొల్పబడ్డాయని అంతమాత్రాన అభివృద్ధి మేమే చేశాం అనడం విడ్డూరమనీ విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ హయాంలోనే నిర్మింపబడిన రిజర్వాయర్లు ప్రధాన కాలువలకు చిన్నచిన్న బొక్కలు పెట్టి తామే అభివృద్ధి చేశామనడం గమనార్హం అన్నారు. పాలమూరు ఎత్తిపోతల నుంచి వనపర్తి నియోజకవర్గానికి ఒక్క ఎకరానికైనా నీరు అందుతుందా అని ప్రశ్నించారు. పెబ్బేరు సంతస్థలంలో మీరు అవకతవకలు చేయకుంటే అదే వేణుగోపాల స్వామి ఆలయంలోకి తడిబట్టలతో రావాలని అందుకు నేను సిద్ధమని సవాలు విసిరారు. వనపర్తి బస్టాండ్ సమీపంలోని రాజా స్థలంలోనూ ఎలాంటి అవినీతికి పాల్పడకుంటే వెంకటేశ్వర స్వామి టెంపుల్ దగ్గరికి రావాలని ఆయన మరో మారు సవాల్ చేశారు. మీరు చేసిన అభివృద్ధి మాటున అవినీతిపై ఎప్పుడైనా ఎక్కడైనా చర్చకు సిద్ధంగా ఉన్నానని ఆయన సూటిగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. కృష్ణానది కబ్జాపై జోగులాంబ ఆలయానికి వస్తానని ధైర్యముంటే అమ్మవారి ఆలయంలో చర్చకు రావాలన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి హోదాలో వనపర్తికి నియోజకవర్గంలో వ్యవసాయ అభివృద్ధి కోసం మీరు ఒరగబెట్టింది ఏంటో చెప్పాలి అన్నారు. ప్రభుత్వ రాయితీలు పొందేందుకు పనివాళ్లను కూడా వదిలిపెట్టని నైజం మీదని ఘాటుగా విమర్శించారు. భూ కబ్జాదారుడికి రుణమాఫీ టీఆర్ఎస్ నాయకులకి రైతు శ్రేయస్సు గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఎమ్మెల్యే విమర్శించారు. పదేళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేని ప్రభుత్వం అని ఆయన అన్నారు. జర్నలిస్టుల ఇండ్ల పట్టాల విషయంలో పూర్తిస్థాయిలో జర్నలిస్టులను మోసం చేసిన పచ్చి మోసకారివి అని ఎమ్మెల్యే ఘాటుగా విమర్శించారు. జర్నలిస్టు మిత్రులు ఎవరు అధైర్యపడ్డ వద్దని అందుకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి పత్రిక నగర్ పేరా ప్రతి ఒక్క జర్నలిస్టుకు పక్కా ఇల్లు నిర్మించే బాధ్యత తను తీసుకుంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇదే తరహాలో కుల సంఘాలకు సైతం భవన నిర్మాణాలు చేపడతామంటూ ప్రగల్బాలు పలికారే తప్ప పైసా నిధులు కూడా ఇవ్వలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. అన్ని మార్కెట్ యార్డులపై అప్పులు తీసుకువచ్చి మార్కెట్ యార్డులను అభివృద్ధి చేశారని చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. రోడ్ల విస్తరణలో ఇష్టానుసారంగా వ్యవహరించి నిధులు లేకుండానే నిర్మాణాలు చేపట్టామని నిస్సిగ్గుగా మాట్లాడడం హాస్యాస్పదమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే 18 వేల ఒక వంద మంది రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. త్వరలోనే రైతు భరోసా సైతం రైతుల అకౌంట్లో జమవుతుందని ఎవరు ఎలాంటి ఇబ్బందులకు గురికాకూడదని ఎమ్మెల్యే అన్నదాతలకు భరోసా కల్పించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ జిల్లా, అచ్చంపేట తాలూకా కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేటు ఉపాధ్యాయుల సమావేశం



- గుర్తింపు కార్డుల పంపిణీ
- ఉద్యోగం సాధించిన వారికి సన్మానం


**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)- ఆర్.భరత్ అక్టోబర్ 27:**

విద్యార్థుల జ్ఞానభివృధిలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని టీపీటీఫ్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీ ఊశన్న, పర్వతాలు, అజాహార్ అన్నారు. ఆదివారం టీపీటీఫ్ తాలూకా కమిటీ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందని వారు తెలిపారు. ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడం లో టీపీటీఫ్ ముందుంటది అన్నారు. గుర్తింపు కార్డులను అందజేశారు. చాలీ, చాలీ వేతనాలతో ప్రైవేట్ ఉపాధ్యాయులుగా పని చేసి డీఎస్సీ గురుకులం లో ప్రభుత్వ ఉద్యోగం పొందిన రవి నాయక్, బాలయ్య, జ్యోతి, మల్లేష్ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అశోక్, కుమార్, జేమ్స్, భాస్కర్, కుర్మయ్య, రాం రెడ్డి, ఎల్లయ్య, ఈసా, వెంకటేష్, అంజి, తులసిరాముడు, లింగమయ్య, రేణయ్య, ప్రశాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసి చైర్మన్ తిరుపతిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మాటేడు కాంగ్రెస్ నాయకులు

**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 27:**

తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకమైన సందర్భంగా హనుమాండ్ల తిరుపతి రెడ్డిని మాటేడు కాంగ్రెస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్ తో కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ అందరి అభిమానం వల్లనే నన్ను ఏఎంసి చైర్మన్ గా నియమించడానికి సాధ్యపడిందని ఎల్లవేళలా రైతుల పక్షాన ఉంటూ రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. సన్మానించిన వారిలో మహంకాళి సురేందర్, తలారి వెంకటేష్, మహంకాళి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# నాగర్ కర్నూల్ జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ మారుస్తూగా ఉత్తర్వులు విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ అక్టోబర్ 27**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాను అర్బన్ డెవలప్మెంట్ అథారిటీగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతున్న. అచ్చంపేట నియోజకవర్గం నుండి ఆరు మండలాలలోని గ్రామాలను నాగర్ కర్నూల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లో కల్పినందుకు అచ్చంపేట నియోజకవర్గం ప్రజలు పక్షాన నాగర్ కర్నూల్ జిల్లా ప్రజల పక్షాన నాగర్ కర్నూల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడి గా ,అచ్చంపేట ఎమ్మెల్యే గా రాష్ట్ర ముఖ్యమంత్రి నల్లమల్ల ముద్దుబిడ్డ శ్రీ రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తు అదే విదంగా నాగర్ కర్నూల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలో కలపని



మండలాలు అమ్రాబాద్, పదరా మండలాల లోని గ్రామాలను కూడా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలో కలిపే విధంగా ముఖ్యమంత్రి కి రెండు మూడు రోజుల్లో వెళ్లి నియోజకవర్గ ప్రజల పక్షాన విజ్ఞాప్తి చేయడం జరుగుతుంది.పట్టణాలకు దీటుగా గ్రామాలు అభివృద్ధి చెందడం జరుగుతుంది అన్నారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు మార్కెట్ కమిట్ చైర్మన్ రజిత మల్లేష్ శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్ మాధవరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు రఘురాం మాజీ ఎంపీపీ రామనాథం, పాలసీతలీకరణ కేంద్రం అధ్యక్షులు నరసయ్య యాదవ్, కో ఆప్షన్ ఖాదర్, ఉమామహేశ్వర దేవస్థాన డైరెక్టర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ ఎస్ఐగా నాగేశ్వరరావు పనితీరు హర్షనీయం

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు అక్టోబర్ 27**

మహబూబాబాద్ పట్టణ ప్రజల భద్రత దృశ్య ప్రధాన రహదారులలో అడ్డుగా రోడ్లకు ఇరువైపున ఉన్న వాహనాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ , కూడళ్లలో వాహన తనిఖీలను నిర్వహిస్తూ ప్రజలకు ట్రాఫిక్ నియమ నిబంధనలను అర్థమయ్యేలా తెలియపరుస్తూ, ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించని వారికి సూచనలను తెలియపరుస్తూ, ట్రాఫిక్ అధికారి తన కర్తవ్యాన్ని నిజాయతీ, నిబద్ధతతో పనిచేస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ పనితీరుకు సెల్యూట్

# దేశంలో రైతుల తర్వాత ఎల్ పి జి డిస్ట్రిబ్యూటర్ల పాత్ర ఎంతో కీలకం

## కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అక్టోబర్ 27:**

దేశంలో వ్యవసాయ రైతుల తర్వాత ఎల్ పి జి డిస్ట్రిబ్యూటర్ల పాత్ర కీలకమని, ఎల్ పి జి అంటే లైఫ్ లైన్ ఫర్ ప్రాస్పరిటీ అండ్ గ్రోత్ అని, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. డైమండ్ పాయింట్ లోని గాయత్రి గార్డెన్ లో నిర్వహించిన తెలంగాణ ఎల్ పి జి డిస్ట్రిబ్యూటర్ల సమ్మిట్ కార్యక్రమానికి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... ఎల్ పి జి డిస్ట్రిబ్యూటర్లకు దీపావళి శుభాకాంక్షలు తెలియ చేశారు. దేశంలో ప్రతి కుటుంబంలో ఎల్ పి జి భాగస్వామ్యం అయినట్లు పేర్కొన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు తీసుకురావడంలో ఎల్ పి జి పాత్ర కీలకమని




అన్నారు. కట్టెల పొయ్యి, కిరోసిన్ నుండి ఎల్ పి జి అందరికీ చేరువయ్యేలా చేసినట్లు తెలిపారు. మారుమూల ప్రాంతాలకు ఎల్ పి జి తీసుకురావడంలో డిస్ట్రిబ్యూటర్లు కీలకంగా తమ పాత్ర నిర్వహిస్తున్నారన్నారు.సాంకేతిక పరిజ్ఞానంతో గ్యాస్ రంగంలో సమర్ధవంతంగా ముందుకు వెళు _న్నామన్నారు. రానున్న రోజుల్లో ఆర్టిఫీషియల్






ఇంటలిజెన్స్ ద్వారా మరింత సాంకేతికతను వినియోగించ నున్నట్లు వెల్లడించారు.మోడీ ప్రభుత్వం వచ్చిన అనంతరం ఉజ్వల పథకం కింద 10 కోట్ల మంది మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చినట్లు తెలిపారు. కాలుష్య రహితమైన వంట చేసుకోవడం, సురక్షితమైన ఆరోగ్యకరమైన పద్ధతి ఎల్ పి జి ద్వారా చేసుకో గలిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నమెంట్ సలహాదారులు వేణుగోపాల్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, వరదరాజు రవిచంద్ర, ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్లు సుమారుగా 500 మంది పాల్గొన్నారు.



## ఘనంగా ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ ప్రతిష్టాపన

**వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**

**ముఖ్య అతిథిగా ఆలయ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జంపన ప్రతాప్**

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అక్టోబర్ 27:**



కంటోన్మెంట్ నియోజకవర్గం న్యూ బోయినపల్లి బాపూజీనగర్ లో ఇటీవల నూతనంగా నిర్మించిన ముత్యాల్లమ్మ అమ్మవారి ఆలయం ఆవరణలో, పోతలింగరాజు ప్రతిస్థాపన కార్యక్రమని అంగరంగ వైభవముగా నిర్వహించారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి ఆలయ ప్రధానార్చకులు వేణు మాధవ శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ హాజరై ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... కంటోన్మెంట్ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు దుర్గయ్య, అజిత్ కళ్యాణ్, కంపెల్లి శ్రీకాంత్, నాగేశ్వరరావు, నాగరాజు, నర్సింగ్ రావు పాల్గొన్నారు.


# పొలిమేర శ్రీ కట్ట మైసమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



**చిన్న తోకట బస్తి వాసుల సమక్షంలో అమ్మవారికి జోడబోనము, పట్టు వస్త్రాలు, ఒడిబియ్యం**

**ప్రతి సంవత్సరం అమ్మవారిని ఘనంగా పూజిస్తాము: సోషల్ వర్కర్ రామారావు**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అక్టోబర్ 27:



న్యూ బోయిన్ పల్లి లోని శ్రీదేవి పొలిమేర కట్ట మైసమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, బోయిన్ పల్లి సోషల్ వర్కర్ రామారావు అన్నారు. ఆదివారం నాడు చిన్న తోకట ప్రజలందరి సమక్షంలో శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారికి బోనం సమర్పించి, పట్టు వస్త్రాలు, ఒడిబియ్యంతో ప్రత్యేక పూజలతో మొక్కుల చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ... బోయిన్ పల్లిలోని శ్రీదేవి పొలిమేర కట్ట మైసమ్మ అమ్మవారికి ప్రతి సంవత్సరం జోడబోనము, పట్టు వస్త్రాలు ఒడిబియ్యం సమర్పించడం జరుగుతుందని, ఈ సంవత్సరం కూడా చిన్న తోకట ప్రజలందరూ కలిసి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నామని తెలిపారు. పొలిమేర శ్రీ కట్ట మైసమ్మ ఎంతో పవిత్రమైన అమ్మవారని, బోయిన్ పల్లి చిన్న తోకట ప్రజలందరూ కలిసికట్టుగా ఈ కార్యక్రమాన్ని ఆనవాయితీగా జరుపుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీ కట్ట మైసమ్మ దేవాలయం ధర్మకర్త జాజుల విఠల్ రావు, జాజుల క్రాంతి, జాజుల సాయి కుటుంబ సభ్యులు, బస్తి ప్రజలు జై కృష్ణ, రాహుల్, రాజు, అరవింద్, శివకుమార్, సత్తెమ్మ, సువర్ణమ్మ, మీనా, విద్యావతి, భవాని రామారావు, జానకి, సుజాత, పరమేష్, బంగారు జ్యోతి, కవిత, బంగారి భవాని, పవన్, దయ, రాహుల్, చిన్న తోకట బస్తి వాసులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# క్రియాశీల సభ్యత్వం ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదెల్లి రవీందర్

అక్టోబర్ 27 ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి )



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో బీజేపీ సభత్వ నమోదు కార్యక్రమం లో బాంగంగా క్రియాశీల సభ్యత్వం గురించి ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథులు గా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ ఆదెల్లి రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదెల్లి రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో హిందూ దేవి దేవతల పై ఇటీవల జరుగుతున్న దాడుల కు నీరసంగా జహీరాబాద్ లో హిందూ సంఘాల ఆధ్వర్యంలో లో జరిగిన ర్యాలీ సందర్భంగా జరిగిన సంఘటన పై పోలీసులు అత్యుత్సహం ప్రదర్శించి బీజేపీ మరియు హిందూ సంఘాల నాయకుల పై కెసులు వేసి రిమాండుకు పంపడం పై ఆగ్రహం వ్యక్తం చేసారు. వెంటనే పోలీసులు వేసిన కేసును వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఇంకను కార్యకర్త ల ఇండ్లకు వెళ్లి వారిని భయభ్రాంతులకు గురించేయడం మానుకోవాలని ఆయన అన్నారు. లేని పక్షంలో సంఘటన పై జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ నావబాద్ జగన్నాథ్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార సహ కార్యదర్శి సుధీర్ బండారి, జిల్లా సహ కోశాధికారి ప్రొద్దుటూరి శ్రీనివాస్ గుప్తా, జిల్లా కార్యదర్శి అరుణ కవ్ ళాస్, ఓబీసీమోర్చా జిల్లా అధ్యక్షులు శివాజీ పాటిల్, శ్రీనివాస్ గౌడ్, గొల్ల భాస్కర్, సుభాష్ రెడ్డి, కృష్ణా రెడ్డి, వివిధ మండల, పట్టణ అధ్యక్షులు విశ్వనాథ్ స్వామి, ఎం. జి. దుర్గయ్య, ఓంకార్, వైద్యనాథ్, శ్రీకాంత్,పూల సంతోష్, రమేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం - 2005 ఆవిర్భావ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి**

**ఆర్టిఐ కమిషనర్లను నియమించకపోతే రాష్ట్రాన్ని అగ్నిగుండంలా మారుస్తాం**

**సెక్రటరియేట్ ను వేలాది మంది ఆర్టిఐ కార్యకర్తలతో ముట్టడిస్తాం**

**జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్**

**సమాచార హక్కు చట్టం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు**

నేటి ఫోకస్ న్యూస్ హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ : అక్టోబర్ 27 :



భారత దేశంలో అవినీతి అంతం కావాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాచార హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలనీ సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు.

హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో సమాచార హక్కు చట్టం - 2005 అక్టోబర్ 12 న అమలోకి వచ్చిన రోజు సందర్భంగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మరియు అవగాహన సదస్సు జరుపుకోవడం జరిగింది.

సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం మరియు రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు ఆధ్వర్యంలో నిర్వహించగా.

ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మరియు అవగాహన సదస్సుకు సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా రావడం జరిగింది.

ఈ సందర్భంగా జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్ ఆఫీస్ లో కమిషనర్ లు లేక వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి అని అన్నారు.

కావున ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి అని అన్నారు.

సమాచార హక్కు చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆవిర్భావ దినోత్సవాలను అధికారికంగా నిర్వహించాలి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిఐ కమిషనర్లను వెంటనే నియమించాలి నియమించకపోతే రాష్ట్రాన్ని అగ్నిగుండంలా మారుస్తాం మరియు సెక్రటేరియేట్ ను వేలాదిమంది ఆర్టిఐ కార్యకర్తలతో ముట్టడిస్తాం అని అన్నారు. తెలంగాణ లో వివిధ రకాల ప్రభుత్వ కార్యాలయలలో ఎన్నో ఆర్టీఐ దరఖాస్తులకు సరైన సమాధానాలు ఇవ్వకుండా ఆర్టీఐ కార్యకర్తలకు అధికారులు స్పందించక నిర్లక్ష్యం చేస్తూ దరఖాస్తులు వేలల్లో పెండింగ్ లో ఉన్నాయి అని అన్నారు. ఆర్టీఐ దరఖాస్తులకు స్పందించి తక్షణమే పరిష్కారం చేయాలని అన్నారు.

ప్రజల చేత ఎన్నుకోబడ్డ నాయకులను సమాచార చట్టం క్రిందికి తీసుకురావాలి

ప్రజల చేత ఎన్నికైన రాజకీయ నాయకులను వారి సంపదను సమాచార హక్కు చట్టం క్రిందికి చేర్చాలని ప్రభుత్వంలో పని చేసే ప్రతి ఒక్కరి సమాచారం సమాచార హక్కు చట్టం లోకి ప్రభుత్వాలు తీసుకు రావాలని కోరారు.

సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం మరియు రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు అధ్యక్షతన జరిగిన ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మరియు అవగాహన సదస్సులో,రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్, తెలుగు సినిమా హీరో కిరణ్ గారు,ఫిలిం అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.వి.ఆర్, %దీజేపీ% రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్,గంగా ప్రియ రెడ్డి , ఎడ్ల అనిత రెడ్డి,ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర యూత్ అధ్యక్షులు పడిగే ప్రశాంత్, సిరిసిల్లా జిల్లా అధ్యక్షులు గౌరవేని సుమన్, గాజుల వినయ్ కుమార్, గుండెల భాను ప్రసాద్, రాసునూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.